


# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 20 సెప్టెంబర్ 2025 పేజీలు : 10




## రేషన్ బియ్యంలో పోషకాలు అధికం

- ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని అందరూ తప్పక తినాలి
- రేషన్ బియ్యాన్ని ఇతరులకు అమ్మవద్దు
- పిల్లలకు ఫోర్టిఫైడ్ రైస్ తినిపించడం ద్వారా మంచి పోషకాలు అందుతాయి
- కొత్త రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఇంచార్జీ ఎమ్మార్వో మధుకర్ రెడ్డి

## టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో వాస్తవం లేదు

**పండగుల** నేపథ్యంలో బస్సు టికెట్ చార్జీలను పెంచినట్లు జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రధాన పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరిస్తుందని పేర్కొంది. స్పెషల్ బస్సుల్లో మాత్రమే సాధారణ చార్జీలో 50 శాతం వరకు సవరణ అమల్లో ఉంటుందని వివరించింది. టీజీఎస్ఆర్టీసీలో 2003 నుంచి ఈ పద్దతి ఆనవాయితీగా వస్తోందని, ఇప్పుడే స్పెషల్ బస్సుల్లో కొత్తగా



# ఎస్ఐఆర్ 2025ను సమర్ధవంతంగా అమలు చేయాలి

జిల్లాలో ఎస్ ఐ ఆర్ 2025 మ్యాపింగ్ పనులు చురుకుగా సాగుతున్నాయి: జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య . రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)-2025 ను పకడ్బందీగా చేపట్టేందుకు అన్ని అన్ని జిల్లాలలో అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లతో, రెవెన్యూ అధికారులు తాసిల్దార్లతో మాట్లాడారు .ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 2002 -2025 ఓటర్ల జాబితాల ఆధారంగా డేటాను నాలుగు కేటగిరీలుగా విభజించి, ఈ నెల 24 లోపు నివేదికలను నియోజకవర్గాలుగా వారిగా సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ- సంగారెడ్డి జిల్లాలో ఎస్.ఐ.ఆర్-2025 కోసం డేటా సేకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, కంట్రోల్ మ్యాపింగ్ ఆధారంగా కేటగిరీ ల వారీగా నివేదికలు సిద్ధం చేసి గడువులోపు సమర్పించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ పి ప్రావిణ్య జిల్లాలోని ఈ ఆర్వోలు, ఏ ఈ ఆర్వోలతో ఎస్ఐ ఆర్ 2025 మ్యాపింగ్ పనులపై సమీక్ష జరిపారు.



# చేర్యాలలో అక్రమ రోడ్డు తవ్వకాలపై సిపిఐ ఫిర్యాదు






**చేర్యాల, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):** ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా రోడ్ల తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్ అండ్ బీ శాఖ జిల్లా అధికారికి సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ లేఖ రాశారు. ఈ సందర్భంగా అందె అశోక్ మాట్లాడుతూ చేర్యాల అంగడి బజార్ చౌరస్తా నుండి పెద్దమ్మ గడ్డ వరకు నీటి సరఫరా పైపులైన్ల పేరుతో అధిక సంఖ్యలో రోడ్ల తవ్వకాలు జరిగాయన్నారు.తవ్వకాల తర్వాత రోడ్లు అస్తవ్యస్తంగా మారి, బీటీ పూర్తిగా ధ్వంసమైయ్యాయని అన్నారు.ఆకునూర్ వరకు కొన్నిచోట్ల తవ్వకాలు జరిపి నిర్లక్ష్యంగా వదిలేశారని,ఈ ప్రాంతం మీదుగా ధూల్మిట్ట, నంగునూర్, హుస్నాబాద్ ప్రాంతాలకు నిత్యం వందలాదిమంది ప్రయాణం చేస్తుంటారు అని తెలిపారు.ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతూ కొంతమందికి రోడ్డు ప్రమాదం జరిగి గాయలపాలైన సంఘటనలు ఉన్నాయని అన్నారు.అక్రమంగా రోడ్డు తవ్వకాలు చేపట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.

# హుస్నాబాద్ కోర్టు ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి న్యాయవాదులు నిరసన



**హుస్నాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం న్యాయవాదులు నిరసన తెలిపారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు అరికట్టి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. మెట్రోపాలిటన్ కోర్టు న్యాయవాది అరుణ్ కుమార్ ఇతర న్యాయవాదులపై జరిగిన దాడిని హుస్నాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖండిస్తున్నట్లు న్యాయవాదులు తెలిపారు. సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలని ధర్నా చేస్తుంటే పోలీసులు ఆయనను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయాన్ని రక్షించే న్యాయవాదులకే రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకువచ్చి, అక్రమంగా అరెస్టు చేసిన న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కన్నోజు రామకృష్ణ, జూన్లాల్ నాయక్, కొత్తపల్లి దేవేందర్, ఆకుపత్తిని బాలకిషన్, జేరిపోతుల రవీందర్, గాలిపల్లి రఘువీర్, జల జ్యోతి కుమార్, కొంకట శ్రీనివాస్, దీకొండ ప్రవీణ్ కుమార్, చింతకింది భాస్కర్, ఏల సూర్యప్రకాశ్ రెడ్డి, జగత్ పాల్ అజయ్, బత్తుల అరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపి కార్యాలయంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు





**బెజ్జంకి సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ఐకేపి కార్యాలయంలో ముందస్తుగా "బతుకమ్మ సంబరాలు' ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల విఓఏ లు ఉత్సహంగా పాల్గొని, వివిధ రంగులతో కూడిన పుష్పాలు తంగేడు, గునుగు, పట్టుకుచ్చులు, బంతి మొదలగు పుష్పాలతో బతుకమ్మను పేర్చి, సాంప్రదాయబద్దంగా పాటలు పాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఆడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పువ్వులనే దేవతగా పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని, ఆడపడచులంతా తొమ్మిది రోజులు బతుకమ్మను పేర్చి, గౌరమ్మను కొలుస్తూ, ఆడటం ఆనవాయితి అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటే విధంగా బతుకుమ్మ పండుగ నిలుస్తుందని, పిల్లల నుండి పెద్దల వరకు ఆనందోత్సాహలతో బతుకమ్మ పండుగను జరుపుకుంటామని, అందరికి సుఖసంతోషాలు, భోగభాగ్యాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పర్శరాములు, సీసీ లు సారయ్య, తిరుపతి, శంకర్, యాదయ్య, జగన్, మండలంలోని వీఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



**హుస్నాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉన్న కాల్వను శుభ్రం చేయడం జరిగింది. పట్టణ ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వారంలో 2 గంటలు శ్రమదానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఆఫీస్ ఔట్సోర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, వాటర్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి



**గజ్వేల్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)** రైతులు అదికంగా రసాయనక ఎరువులు వాడి నేలతల్లి ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నామని డా.ఎస్. శ్రీదేవి, డా.లతీఫ్ పాషా ప్రిన్సిపాల్ అన్నారు. శుక్రవారం జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మెరుగైన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని జూన్ నెలలో ప్రారంబించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతు సోదరులకు ఆరు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. యూరియా వాడకాన్ని తగ్గించడం, రసాయనాలను అవసరం మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం, ఖరీఫ్ లో రైతులు ఉపయోగించే విత్తనాలు కొన్నప్పుడు రసీదును భద్రపరచుకోవడం, వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చేసే అవసరమైన పరిజ్ఞానాన్ని, ప్రత్యామ్నాయ పంటల వివరాలను, చెట్ల పెంపకం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం పై రైతుల అబిప్రాయాన్ని తెలుసుకోవడానికి డా. ఎస్. శ్రీదేవి, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ (%ూ×జ=ావీచీ%), డా. లతీఫ్ పాషా, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ %ట% హెడ్, (%ూ×జ=ా ×ఖీా%), రాజేంద్రనగర్, డా. సి. హెచ్. పల్లవి, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్ధిపేట శాస్త్రవేత్త జగదేవ్ పూర్ మండలం ఆలీరాజపేట్ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ పోలలలో 40% యూరియ తగ్గించమని, రసాయనాలను తగ్గిస్తూ సేంద్రియ ఎరువులను ఎక్కువగా వినియోగిస్తున్నామని, విత్తనాలు, ఎరువులు కొన్నపుడు రశిదును బద్రపరుస్తున్నామని, సాగు నీటిని అదా చేయడానికి వివిధ పంటలలో డ్రిప్, స్ప్రింక్లర్ లను వాడుతున్నమని, పంట మార్పిడి కూడా చేస్తున్నామని మరియు పత్తి పంట అవశేషాలను అందులోనే కలియదున్ని కొంత వరకు ఎరువులను తగ్గిస్తున్నామని ఈ విదంగా చేయడం వలన దిగుబడిలో ఎలాంటి మార్పు లేకుండా కొంత ఖర్చు తగ్గించికుంటున్నామని తెలిపారు. ఇటువంటి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందుకు రైతులు శాత్రవేత్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంత రావు రైతులు పాల్గొన్నారు .

# పశువుల సంరక్షణలో ఉద్యోగుల సేవలు అభినందనీయం




టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్



**మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 19:** నోరులేని మూగజీవాల సంరక్షణలో పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సేవలు అభినందనీయమని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఆ శాఖ ఉద్యోగులు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పశువులు వ్యాధుల బారిన పడకుండా ఎప్పటికప్పుడు టీకాల ద్వారా వాటి ఆరోగ్య సంరక్షణలో నిమగ్నమై నిరంతరం విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినీకే రాజ్ కుమార్ తో కలిసి సభ్యత్వాలు అందజేశారు. ఈ సమావేశంలో పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, లింగమూర్తి లతోపాటు టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు ఫజలుద్దీన్, సంయుక్త కార్యదర్శి శివాజీ, కార్యవర్గ సభ్యులు సతీష్, సలావుద్దీన్, అల్లాదుర్గ్ యూనిట్ అధ్యక్షులు ధర్మాచందర్, ఉద్యోగులు హనుమంతు,, చెన్నయ్య, సురేష్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం గురుకుల పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి సెప్టెంబర్ 19:**ఁజిన్నారం మండల శివారులోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దసరా సెలవుల దృష్ట్యా ముందుగానే ఈ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మలను అందంగా అలంకరించి గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మ ఆడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించారు. ఆ తరువాత బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వెంకటయ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మీయతను, సాంప్రదాయ విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. విద్యార్థుల్లో సమైక్యత, పరస్పర సహకారం, మానసిక వికాసానికి ఇలాంటి పండుగలు దోహదం చేస్తాయి తెలిపారు.




## డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులు జప్తు మాధురి, అదనపు కలెక్టర్

ఖరీఫ్ 2024 -25 2024-25 రబీ సీజన్ సిఎంఆర్ పూర్తి చేయని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టం అమలు.

పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దార్లు, రైస్ అదనపు కలెక్టర్ సమీక్ష



**సంగారెడ్డి , సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**జిల్లాలో సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ను అమలుచేసి ఆస్తులు జప్తు చేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో ఖరీఫ్ 2024-25 2024-25 రబీ సీజన్లకు సంబంధించి సీఎంఆర్ (కస్టమ్ బిల్లింగ్ రైస్) సరఫరాలపై పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దార్ లు,రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడారు. జిల్లాలో సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ను కఠినంగా అమలు చేయాలని పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్లకు అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు . ఇప్పటివరకు డిఫాల్ట్ మిల్లర్ల పై తీసుకున్న చర్యలు వాటికి సంబంధించిన బకాయిల మొత్తం ఇప్పటికీ రికవరీ చేసిన వివరాలను ఒక్కో మిల్లు వారిగా అదనపు కలెక్టర్ సమీక్ష జరిపారు. డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులను జప్తు చేయడంతో పాటు అవసరమైతే వాటిని వేలం చేసి సీఎంఆర్ ధాన్యం నిధులు రాబట్టేలా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎంఆర్ నిధులు పూర్తిస్థాయిలో రికవరీ కావడం తప్పనిసరి అని ఈ ప్రక్రియలో ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. ఇకపై ప్రతి వారం ప్రతి డిప్యూటీ తహసిల్దార్ తమ పరిధిలోని రైసుమిల్లర్ల నుండి సీఎంఆర్ రికవరీ పై సమీక్ష నిర్వహించి ప్రగతి నివేదికను అందజేయాలని ఆదేశించారు. రానున్న ఖరీఫ్ సీజన్ 2025 - 26 కు సంబంధించి రైస్ మిల్లర్లు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. సమయానికి సీఎంఆర్ డెలివరీలో పూర్తిచేసి ప్రభుత్వ నిధులను రక్షించే విధంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , డి సి ఎస్ ఓ బాలసరోజ , పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దారులు జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు దుకాణాలపై చర్యకు తీసుకోండి...

-అధికారులకు ముప్పిరెడ్డిపల్లి గ్రామస్థులు వినతి...



**మనోహరాబాద్, సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి)** కల్తీకల్లు అక్రమంగా పరిమితిని మించి మత్తు పదార్థాలతో కల్తీకల్లు తో పాటు మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై చర్యకు తీసుకోవాలని మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామస్థులు వినతిపత్రం గురువారం నాడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నాగేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ ముస్తఫా, సీఐ రంగకృష్ణ ఎస్ఐ సుభాష్ గౌడ్ లకు పిర్యాదు అందజేశారు.గ్రామంలో పోటాపోటీగా మత్తు ఎక్కువ కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కళ్ళు దుకాణాలపై కటినంగా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామస్థులు అందరూ కలిసికట్టుగా గ్రామ పంచాయతీ దగ్గర మాట్లాడిన వినకుండా మాకు అధికారులు తెలుసు అంటూ ప్రజల భయాందోళనకు గురి చేస్తున్న దుకాణ దారులపై చర్యకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదే కాకుండా పర్మిషన్ తీసుకున్న చోట కాకుండా వారి ఇష్టానుసారంగా రోడ్డుపై దుకాణాలు పెడుతూ రోడ్డుకు అడ్డుగా వాహనాలు పెడుతూ రాకపోకలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి విద్యార్థి చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య



**సంగారెడ్డి , సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియూ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సూచనాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య శుక్రవారం సంగారెడ్డి పట్టణం నందు గల ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల న్యాయ అవగాహన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన శిబిరం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య మాట్లాడుతు ఈ కళాశాలలో ఉన్న ప్రతి విద్యార్థి చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని, మీరు చదువుతున్న కోర్సు పేద వాళ్లకి ఉపయోగ పడాలని,అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు . అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ సదస్సు లో కళాశాల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ 2025 ను సమర్థవంతంగా అమలు చేయాలి

సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

**సంగారెడ్డి, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :=**జిల్లాలో ఎస్ ఐ ఆర్ 2025 మ్యాపింగ్ పనులు చురుకుగా సాగుతున్నాయి: జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య . రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)-2025 ను పకడ్బందీగా చేపట్టేందుకు అన్ని అన్ని జిల్లాలలో అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లతో, రెవెన్యూ అధికారులు తాసిల్దార్లతో మాట్లాడారు .ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 2002 -2025 ఓటర్ల జాబితాల ఆధారంగా డేటాను నాలుగు కేటగిరీలుగా విభజించి, ఈ నెల 24 లోపు నివేదికలను నియోజకవర్గాలుగా వారిగా సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ- సంగారెడ్డి జిల్లాలో ఎస్.ఐ.ఆర్-2025 కోసం డేటా సేకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, కంట్రోల్ మ్యాపింగ్ ఆధారంగా కేటగిరీ ల వారీగా నివేదికలు సిద్ధం చేసి గడువులోపు సమర్పించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ పి ప్రావిణ్య జిల్లాలోని ఈ ఆర్వోలు, ఏ ఈ ఆర్వోలతో ఎస్ఐ ఆర్ 2025 మ్యాపింగ్ పనులపై సమీక్ష జరిపారు. 2002 నుండి 2025 వరకు 4 కేటగిరీలుగా ఓటర్ల జాబితా మ్యాపింగ్ పనులు పూర్తి చేయాలని



కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను సహాయ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. కేటగిరీలు: కేటగిరీ-: 2002 మరియు 2025 ఓటర్ల జాబితాలలో రెండింటిలోనూ పేర్లు ఉన్నవారు. కేటగిరీ-: 2002లో పేరు లేకుండా, 01-07-1987 కంటే ముందు జన్మించినవారు. కేటగిరీ-: 1987 నుండి 2004 మధ్య జన్మించినవారు. కేటగిరీ-: 2004 తరువాత జన్మించినవారు (18 21 ఏళ్లు). సీఈఓ ఆదేశాల ప్రకారం, ప్రతి నియోజకవర్గం వారీగా ఓటర్ల సంఖ్య కేటగిరీ ల వారిగా లెక్కలతో సరిపోవాలి అన్నారు. ఉదాహరణకు: ఓ పోలింగ్ స్టేషన్‌లో 1500 ఓటర్లు ఉన్నట్లయితే, వారిని కేటగిరీల్లో విభజించిన మొత్తం 1500కే సమానం కావాలి అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, మైనారిటీ సంక్షేమశాఖ అధికారి జహీరాబాద్ ఆర్.డి.ఓ దేవుజా, అందోల్ ఆర్.డి.ఓ పాండు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

# ఇంద్రమ్మ ఇళ్ల స్లాబ్ లెవెల్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన ప్రత్యేక అధికారి

ఎంపీడీవో రమేష్ బాబు

**కల్హే ర్. 19.సెప్టెంబర్.ట ప్రజా జ్యోతి..ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని మెరుఖాన్పేట్. రాపర్తి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇంద్రమ్మ నిర్మాణం ప్రత్యేకంగా గుర్తించిన గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందులో ఇంటి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. దాదాపు 400 ఇండల స్లాబ్ లెవల్ వరకు వచ్చినట్లు ఎంపీడీవో రమేష్ బాబు తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సహాయ సహకారాలు అందించుకుంటూ వారికి సూచన సలహాలు ఇస్తున్నట్టు లబ్ధిదారులు తెలపడం జరిగింది.. మిరా?న్పేట్ లో పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛ హి.. సేవా హై... పాఠశాల పిల్లలతో కలిసి నిర్వహించడం జరిగింది. మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రత స్వచ్ఛమైన వాతావరణ నికి ప్రతిక పచ్చని చెట్లని కావున ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రులకు చెట్ల యొక్క



అవశ్యకత వాటి యొక్క భద్రత ఎంత ముఖ్యమో తెలియజేప్పాలని అలాగే మనం ప్రతి ఒక్కరం కలిసికట్టుగా మన పరిసరాలను చెట్లను కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా చెట్లను పెంచాలని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు

# కడ్పల్ సొసైటీ నుండి రైతులకు యురియా పంపిణి

సిర్గాపూర్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ సొసైటీ నుండి రైతులకు యురియా పంపిణి నిర్వహించారు. వ్యవసాయ అధికారి ఏవో హరికృష్ణ సొసైటీ కేంద్రాన్ని సందర్శించారు.అగ్రికల్చర్ ఏవో హరికృష్ణ మాట్లాడుతూ... ప్రతి రైతుకు యురియా అందేలా చూడాలని, యురియా కొరత లేకుండా సకాలంలో రైతులకు పంటకు సరి పోయే యురియా అందేలా చూడాలని సొసైటీ ఛైర్మెన్ చిన్నపట్ల ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, దశ్రత్ రావ్, రాజ మల్లయ్య, రైతులు తదితరులు



పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి.

**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 19 :** మెదక్ మండలం గుట్టకింద పల్లి గ్రామానికి చెందిన చింతల.వెంకట్ భార్య చింతల. రేణుక ఇటీవల అనారోగ్యంతో మృతి



చెందారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి శు క్రవారం గుట్టకింద పల్లి గ్రామానికి వెళ్లి చింతల వెంకట్ ను పరమర్శించి, మనోధైర్యాన్ని తెలిపారు. ఈ సందర్భంగా రేణుక మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, నాయకులు కిష్టయ్య, లింగారెడ్డి మోహన్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మామిళ్ల. ఆంజనేయులు, భీమరి. కిషోర్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## భూమి కొనడానికి వస్తున్నావారికి పోలీసు వారి హెచ్చరిక

:-. ఎస్ఐ మధుసూదన్ రెడ్డి





**కల్హే ర్. 19.సెప్టెంబర్. ట ప్రజా జ్యోతి.ఊ.** సంగారెడ్డి జిల్లా లో మండల కేంద్ర మైన కల్హే ర్ మండల పరిధిలో కొంత మంది బ్రోకర్స్,రైతులు కలిసి. బినామీ రైతుల మరియు అసైన్మెంట్ భూములను చూపెడుతూ. ఎక్కడో లోయలో, గుట్టల్లో ఉన్న భూములను రోడ్ పక్కన ఉన్నట్లు చూపించి తక్కువ వస్తుంది అని అగ్రిమెంట్ చేసుకున్నారో మోసపోతారు, .పాసుబుక్. మరియు డాక్యుమెంట్ ఉంది అని భూమి నీ చూడకుండా కొన్నారో చిక్కుల్లో పడుతారు, భూమి లొకేషన్ కరెక్ట్ ఉందో చూడాలి, గ్రామంలో వెరిఫై చేయాలి, రెవెన్యూ ద్వారా కొనే లొకేషన్ కరెక్ట్ ఉందో చూడాలి లేకుంటే తొందర పడి అగ్రిమెంట్ చేసుకొని అమౌంట్ ఇచ్చారో ఇబ్బందులు పడుతారు జాగ్రత్త ఉండగలనే హెచ్చరిస్తున్న పోలీస్ శాఖ వారు

## హాస్టళ్ల నిర్వహణలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుంది

సంక్షేమ అధికారి విజయ లక్ష్మి

**మెదక్, 19 సెప్టెంబర్ 2025** ఎస్సీ సంక్షేమ హాస్టళ్ల నిర్వహణను మెరుగుపరచడంపై దృష్టిసాధించడం జరిగిందని ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి తెలిపారు.



నర్సాపూర్ ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహ విద్యార్థినులకు . బెడ్డింగ్ మెటీరియల్స్ (బెడ్షీట్ కార్పెట్) 4 జతల యూనిఫాంలు ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి పంపిణీ చేశారు. మెరుగైన వసతులు కల్పించడం, సౌకర్యాలు అందుబాటులో ఉంచడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టళ్ల నిర్వహణలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని, విద్యార్థులకు అవసరమైన పరుపు యూనిఫామ్స్ అందించామన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై అవగాహన కార్యక్రమం.


**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారంతో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,డిస్ట్రిక్ ప్రోగ్రాం మేనేజర్ దానియల్ గారి ఆదేశాల మేరకు స్మోఫ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రదర్శన కనకదుర్గ కళా సమితి పొన్నాల భుజంగం బృందం వారు టేక్మాల్ మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఉదయం గ్రామ పంచాయతి వద్ద కళాకారులు తమ ఆటపాటలతో హెచ్ఐవి ఎయిడ్స్ పైన ప్రజలను చైతన్యపరిచి అవగాహన కల్పించారు. ప్రజలు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అప్రమత్తంగా ఉండాలని సుఖ వ్యాధులు ఉన్నవాళ్లు సురక్ష కేంద్రానికి వెళ్లాలని హెచ్ఐవి గర్భిణీ స్త్రీలు పి పి టి సి టి సెంటర్ కి వెళ్ళాలని ఎయిడ్స్ అంటువ్యాధి కాదని హెచ్ఐవి ఎయిడ్స్ వచ్చిన వారి పట్ల వివక్ష చూపకూడదని



హెచ్ఐవి ఎయిడ్స్ ఏ విధంగా సోకుతుందో ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు భుజంగం,ఉమాపతి,కృష్ణ, చిరంజీవి,ప్రశాంతి , స్మోప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం లో పోషకాలు అధికం





-ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని అందరూ తప్పక తినాలి

-రేషన్ బియ్యాన్ని ఇతరులకు అమ్మవద్దు

-పిల్లలకు ఫోర్టిఫైడ్ రైస్ తినిపించడం ద్వారా మంచి పోషకాలు అందుతాయి

-కొత్త రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఇంచార్జీ ఎమ్మార్వో మధుకర్ రెడ్డి



**అందోలు, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం లో పోషకాలు పుష్కలంగా ఉంటాయని ఫోర్టిఫైడ్ చేయబడిన బియ్యాన్ని ప్రభుత్వం రేషన్ షాప్ ల ద్వారా సరఫరా చేస్తుందని వీటిని వినియోగించడం ద్వారా మంచి పోషకాలు అందుతాయని కొత్త రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఇంచార్జీ ఎమ్మార్వో మధుకర్ రెడ్డి అన్నారు. అందోలు మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఇన్చార్జి ఎంఆర్ఓ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టి కొనసాగిస్తున్నదని, రేషన్ షాపుల ద్వారా అందించే బియ్యం చూడటానికి ముతకముతకగా అనిపించినప్పటికీ ఆ బియ్యం ఎన్నో పోషకాలతో కూడుకున్నవన్నారు. వీటిని వినియోగించడం ద్వారా మన శరీరానికి అవసరమైన సరైన పోషకాలు అందుతాయని అన్నారు. చూడడానికి తెల్లగా అనిపించడం లేదని కొందరు ఇతరులకు ఇవ్వడం లేదా అమ్ముకోవడం చేస్తుంటారని ఇది ఎంత మాత్రం సరైనది కాదన్నారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందించే బియ్యం ఫోర్టిఫైడ్ చేయబడినవి. వీటిని మనం తినాలి మన పిల్లలకు కూడా తినిపించాలి. శరీరానికి సరైన పోషకాలు అందక చాలామంది ఇబ్బంది పడుతూ ఉంటారని, కొందరిలో పోషకాల లోపం కూడా ఏర్పడుతుందని వీటన్నింటినీ నివారించడానికి ప్రభుత్వం అందిస్తున్న ఫోర్టిఫైడ్ రైసు తినడం ద్వారా మన శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా అందుతాయని తెలిపారు. జిల్లాలో అత్యధికంగా ఆందోలు మండలంలో 1121 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. ఇంకా కొన్ని వెరిఫికేషన్ దశలో ఉన్నాయని త్వరలో వాటిని కూడా అందజేస్తామని అన్నారు. వేగంగా రేషన్ కార్డులు మంజూరు చేయడంలో సహకరించిన తన టీం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల బాగోగులు చూసే మంత్రి దొరకడం ఆందోల్ వాసుల అదృష్టం- ఆర్డిఓ పాండు ఆందోల్ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఓ పెద్దన్నలా, ఓ తండ్రిలా కృషి చేస్తూ నిత్యం ప్రజల బాగోగుల గురించి ఆలోచించే మంత్రి దామోదర్ తోడుగా ఉండడం ఆందోల్ ప్రజల అదృష్టంగా ఆర్డిఓ పాండు పేర్కొన్నారు. మేము వచ్చినటువంటి ప్రాంతంలో ఇలాంటి వసతులు అందడం చాలా గగనం అన్నారు. ఆరోకోర సదుపాయాలతో ప్రజలు జీవనం సాగిస్తూ ఉంటారన్నారు. అందుకు భిన్నంగా ఈ ఆందోల్ ప్రజల బాగోగులు నిరంతరం పర్యవేక్షించే ఓ పెద్దన్న మీకు తోడుగా ఉండడం వల్లనే ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. మంత్రి విద్య, వైద్యం కోసం అహర్నిశలు కృషి చేస్తూ విద్యార్థులకు అవసరమైన వసతిగృహాలు, కాలేజీలు, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు పెద్ద ఆసుపత్రి వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ ప్రజలు మెరుగైన విద్య, వైద్యం కోసం పట్నం వెళ్లే పని లేకుండా అన్ని సౌకర్యాలు ఆందోల్లో ఏర్పాటు చేస్తున్న మంత్రి తోడుగా ఉండడం ఆందోలు వాసుల అదృష్టంగా తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్ మాట్లాడుతూ.. మంత్రి ఆదేశాల మేరకు తాము ఆందోల్ మండలానికి సంబంధించి రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో పాండు, ఇంచార్జీ ఎంఆర్ఓ మధుకర్ రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ శేరి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం జగన్ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజ్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, రాములు, శ్రీనివాస్ గౌడ్, మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ అశోక్, మాజీ ఎంపీటీసీ బాలయ్య, మాజీ కౌన్సిలర్ లు సురెందర్ గౌడ్, హరిక్రిష్ణ గౌడ్ అందోలు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మల్లేశం, వీరారెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించడమే లక్ష్యం


**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి )19 సెప్టెంబర్ :** జిల్లాలోని అన్ని సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరిచే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. శుక్రవారం చేగుంట మండలంలో ఎస్సీ బీసీ సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థుల మౌలిక వసతులు, విద్యా సామర్థ్యాలు, నాణ్యమైన మెనూ తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు వసతిగృహాల్లో మౌలిక వసతులపై మరమ్మత్తులు నిర్వహించి సౌకర్యాలు మెరుగుపరుచుటకు ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన నివేదికల ఆధారంగా చేగుంట మండలంలో ఎస్సీ బీసీ వసతి గృహాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. . అన్ని సంక్షేమ వసతి గృహాల ఆశ్రమ పాఠశాలల వార్డెన్స్ రెసి డెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, గురుకులాల ఆర్ సి ఓ లు త్వరలో సమావేశం నిర్వహించుకుని సంపూర్ణ నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి ఆహ్లాదకరమైన వాతావరణం లో విద్యార్థులు నాణ్యమైన గుణాత్మక విద్య అందించడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వసతిగృహ సంక్షేమ అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూములు కొంటున్నారా జరా జాగ్రత్త

**: ఎస్సై మహేష్**




**సిర్గాపూర్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై మహేష్ స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... భూములు కొనే వారికీ ముందస్తు హెచ్చరిక. సిర్గాపూర్ మండలం, మండల పరిధిలో కొంత మంది బ్రోకర్స్ (దళరులు), రైతులు కలిసి ఎక్కడో లోయలో, గుట్టల్లో ఉన్న భూములను రోడ్ పక్కన ఉన్నట్లు చూపిస్తారు. భూమి తక్కువ ధరకే వస్తుందని నమ్మి అగ్రిమెంట్ చేసుకున్నారో మోసపోయినట్లే. పట్ట పాస్ బుక్, డాక్యుమెంట్ ఉంది అని భూమినీ చూడకుండా కొన్నారో చిక్కుల్లో పడుతారు. భూమి లొకేషన్ కరెక్ట్ ఉందో చూడాలి, గ్రామంలో నిర్ధారణ అని నిర్ధారించుకోవాలి. లేకుంటే తొందర పడి అగ్రిమెంట్ ( రిజిస్ట్రేషన్) చేసుకొని డబ్బులు ఇచ్చారో ఇబ్బందుల్లో పడుతారు జాగ్రత్త అని ఎస్సై మహేష్ ముందస్తుగా హెచ్చరిక.

# ప్రజలు దసరా సెలవుల్లో జాగ్రత్త తప్పనిసరి.

దసరా పండుగ సందర్భంగా ఆఫర్ల పేర్లతో మోసపోకండి.
ఇంటి భద్రత సైబర్ మోసాలపై 'జర భద్రం.
కొండాపూర్ సిఐ సుమన్ కుమార్.




**కొండాపూర్ ప్రజా జ్యోతి** సెలవులు, పండుగలు ఆనందానికి చిహ్నం. కానీ ఆ క్షణాలను నేరస్తులు అవకాశాలుగా మార్చుకోవడం కొత్తేమీ కాదు. ముఖ్యంగా దసరా పండుగల సందర్భంగా నగరాల నుంచి స్వగ్రామాలకు వెళ్లే కుటుంబాలు ఇంటి భద్రత, ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని కొండాపూర్ పోలీసులు సూచిస్తున్నారు. ఇంటి భద్రతా సూచనలు పండుగ సెలవుల్లో ఊరికి వెళ్తున్న వారు తమ అడ్రస్, ఫోన్ నెంబర్‌ను స్థానిక పోలీస్ స్టేషన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంటి తాళాలు పూల కుండీలు, షూ రాక్స్, డోర్‌మాట్స్ కింద పెట్టకూడదని సూచిస్తున్నారు. ఇంటి తాళాలు, విలువైన వస్తువులు తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని, వాహనాలను రోడ్డు పక్కన కాకుండా ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలని సూచించారు. పని మనిషి ఉంటే ప్రతిరోజు వాకిలి ఊడ్చి ముగ్గు పెట్టమని చెప్పడం, సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవడం, ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చెక్ చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఊరికి వెళ్తున్న సమాచారాన్ని నమ్మకమైన వ్యక్తులకు మాత్రమే చెప్పాలని, కొత్త వ్యక్తుల కదలికలపై అనుమానం వస్తే వెంటనే 100 డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కొండాపూర్ పోలీసులు సూచిస్తున్నారు, డిజిటల్ అరెస్ట్ మోసం అప్రమత్తతే ఆయుధం ఇటీవలి కాలంలో 'డిజిటల్ అరెస్ట్' పేరుతో మోసాలు పెరుగుతున్నాయి. ఈ వ్యవస్థ అసలు లేదని, వాట్సప్ వీడియో కాల్‌లో ఎలాంటి పోలీస్ విచారణ ఉండదని అధికారులు తెలిపారు. అనుమానం కలిగితే వెంటనే కాల్ కట్ చేయాలని సూచించారు. ఏవైనా మోసపూరిత కాల్స్ వస్తే 1930 నంబరుకు వెంటనే ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఇంట్లో పెద్దలకు ఈ విషయాన్ని వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. "మన అవగాహనతోనే సైబర్ నేరాలను అరికట్టగలం" అని పోలీసులు స్పష్టం చేశారు.పండుగ షాపింగ్ జాగ్రత్తలు దసరా పండుగ సందర్భంగా షాపింగ్ ఎక్కువగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, ఈ సమయంలో మోసగాళ్లు నకిలీ వెబ్‌సైట్లతో చాకచక్యంగా మోసాలు చేస్తారని హెచ్చరించారు. భారీ డిస్కౌంట్లు, ఆఫర్ల పేరుతో మోసగించేందుకు యత్నిస్తారని, వాట్సప్ టెలిగ్రామ్ గ్రూపుల్లో వచ్చే ఫేక్ లింకులను క్లిక్ చేయొద్దని సూచించారు.అలాగే వెబ్‌సైట్‌లో కొనుగోలు చేసే ముందు (యు ఆర్ ఎల్ )జాగ్రత్తగా పరిశీలించాలని, అనుమానాస్పద వెబ్‌సైట్ లో డెబిట్/క్రెడిట్ కార్డు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వొద్దని హెచ్చరించారు. "సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను నమ్మేముందు జర భద్రం" అనే నినాదంతో పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

ంంఅందోల్ అభివృద్ధికి మంత్రి దామోదర ఎనలేని కృషి
అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్



**అందోలు, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల పక్షపాతిగా ఉంటుందని ఆందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆందోలు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిర్వహించిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఈ కార్యక్రమంలో ప్రవీణ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను సౌభాగ్యవంతులుగా మార్చే కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగానే ఈరోజు ఈ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డ్ ఇవ్వలేదని ఆ కారణం చేత ఎంతోమంది పేదలు సంక్షేమ పథకాలకు దూరంగా ఉండిపోతూ గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ నిరంకుశ పాలనకు బలయ్యారని విమర్శించారు. ప్రజలకు అక్కరకు వచ్చే సంక్షేమ పథకాలు అందించడం ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగుతుందని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున రేషన్ కార్డుల పంపిణీ చేపట్టడం ఓ చరిత్ర అన్నారు. జిల్లాలో అత్యధిక రేషన్ కార్డులు మన అందోలులో అందించడం మన అభిమాన నాయకులు మంత్రి దామోదర పనితనానికి నిదర్శనం అన్నారు. ఈ ప్రాంత వాసుల భాగోగులు కోరుతూ ఆందోలు అభివృద్ధికి మంత్రి దామోదర ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు అవసరమైన కాలేజీలు, వసతి గృహాలు, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన హాస్పిటల్, గ్రామాల్లో పి హెచ్ సీలు, ఏళ్ల తరబడిగా నరకపు కూపాలను తలపించే ఈ ప్రాంత రోడ్లు బాగు చేయించడం, కొత్తవి వేయించడం, ఆందోల్ అభివృద్ధిలో తన మార్క్ ను చూపిస్తూ.. తన మన భేదం లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ ఆందోలును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్న తమ ప్రియతమ నాయకుడు మంత్రి దామోదరను ఆదర్శంగా తీసుకుని నిరంతరం ప్రజలకు సేవలు అందించేందుకు ఆయా గ్రామాల్లో ఎల్లప్పుడూ తాము అందుబాటులో ఉంటామని అన్నారు.

## రాష్ట్ర 5 వ మహాసభలు జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం పిలుపు...



**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్19** డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణం లో జరిగే తెలంగాణ రాష్ట్ర మహాసభల జయప్రదానికి కార్మిక వర్గ నడుం కట్టాలని జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం పిలుపు ఇచ్చారు.శుక్రవారం కౌడిపల్లి గ్రామ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఏ.మల్లేశం ప్రసంగించారు.అన్ని వర్గాల కార్మికుల కార్మికుల పోరాట సారధి మహాసభల నిర్వహణలో కార్మిక వర్గం స్వచందంగా కదలాలి అని పిలుపు నిచ్చారు.కేంద్ర కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న స్కీమ్ వర్కర్ల బతుకు ఆగం అవుతున్నాయని విమర్శించారు. ఎన్.ఆర్. ఈ.జి.ఎస్, ఇందిరా క్రాంతి పథం, ఐ.సి.డి.ఎస్, ఎన్ . ఎచ్.ఏం లాంటి కేంద్ర ప్రభుత్వ స్కీమ్ లలో పని చేస్తున్న ఉద్యోగులతో సంవత్సరాల తరబడి పని చేయించుకుని ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పింఛన్ లాంటి సౌకర్యాలు కల్పించకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారు.అతి తక్కువ వేతనాలతో పని చేయిస్తూ, ఆ వేతనాలను సైతం నెల నెల చెల్లించకుండా పస్తులు ఉండే పరిస్థితి తెస్తున్నారన్నారు. వడ్డీలకు అప్పులు చావు జీవనం గడుపుచున్నారన్నారు.మరో వైపు నుండి ఈ పథకాల తప్పుకోవడానికి కేంద్ర ప్రభుత్వం పరోక్షంగా కుట్రలు చేస్తుందని దుయ్యబట్టారు.ప్రజలకు ఎంతో కొంత ఊరట కలిగిస్తున్న ఈ పథకాల రక్షణ కోసం ప్రజలను కలుపుకుని పోరాటాల రూపకల్పన రాష్ట్ర మలసభల్లో జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో అన్ని రంగాల కార్మికులతో పాటు ప్రజలు సహకరించాలని ఏ .మల్లేశం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుమిత్ర, ఫరిద, లింగం,బొంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం




కొండపాక సెప్టెంబర్ 19... ప్రజా జ్యోతి ....కుక్కునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లి చిన్నకిష్టాపూర్ రోడ్డుకు కొత్త హంగు రానుంది. ఆర్ బి నిధుల ద్వారా ?5 కోట్లు 80 లక్షలు సాంక్షన్ అయి, రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈరోజు గజ్వేల్ మా జి శాసనసభ్యు లు ప్రారంభించారు ఉమ్మడి కొండపాక మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి. గ్రామస్థులు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు ఇప్పుడు పక్కా అవుతుందన్న నమ్మకంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట

-అందోల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంతు

**అందోలు, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట ఉంటుందని అందోల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంతు అన్నారు. శుక్రవారం ఆందోలు మండలం రాంసాన్ పల్లి గ్రామానికి చెందిన రేషన్ కార్డులు పంపిణీ చేసిన సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంతు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి పెద్దపీట ఉంటుందని, సంక్షేమ పథకాలు అందరికీ అందాలనే సదుద్దేశంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. తమ గ్రామంలో వందల సంఖ్యలో రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. ప్రజలకు ఏ సంక్షేమ పథకం అందాలన్నా రేషన్ కార్డు ప్రాతిపదికన అందుతుందని కానీ గత ప్రభుత్వం ఈ విషయాన్ని పూర్తిగా విస్మరించి, పేదలను నష్టపరిచిందని అన్నారు. రేషన్ కార్డులో పేర్లు లేక, కొత్త రేషన్ కార్డులు మంజూరు కాక గడిచిన 10 ఏళ్లలో ప్రజలు ఎంతో నష్టపోయారంటూ గత ప్రభుత్వ పాలన తీరును విమర్శించారు. కొత్త రేషన్ కార్డులు అందుకున్న తమ గ్రామస్తులు ఎంతో సంతోషంగా



ఉన్నారని పదేళ్ల తర్వాత రేషన్ కార్డుల్లో తమ పేరును చూసుకొని గ్రామస్తులు సంబరపడిపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పృత్విసాగర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సారా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో

ఏక్ పెడ్ మాకే నామ్

**సిద్దిపేట అర్బన్ , సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పి. రాజు అన్నారు. ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏక్ పెడ్ మాకే నామ్ లో భాగంగా మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాలనే దృఢసంకల్పంతో ముందుకు రావాలని



పిలుపునిచ్చారు. ఇటువంటి పర్యావరణహిత కార్యక్రమాలు జరగడం చాలా ఆనందదాయకమని, ఇవి సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బెనర్జీ మాట్లాడుతూ మొక్కలే జీవనాధారమని, కాలుష్యాన్ని తగ్గించడంలో ఇవి ప్రధాన పాత్ర పోషిస్తాయని అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్. రామచందర్ ఈ రోజు నాటిన ప్రతి మొక్క రేపటి తరాలకు ప్రాణాధారం అవుతుందని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమములో వివిధ విభాగాల అధిపతులు కె. పద్మావతి , సింది శ్రీనివాస్ , ఎల్ఎన్. రావు , ఎస్. పోచయ్య , డాక్టర్ మల్లేశం , పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ బొడ్డు రఘు తదితరులు కూడా పాల్గొని మొక్కలు నాటారు

# తమిళనాడులో అదృశ్యమైన దుబ్బాకవాసి

- ఎట్టకేలకు రెండు వారాల అనంతరం తిరిగి దుబ్బాకకు చేరుకున్న బాధితుడు
- దుబ్బాక ఎస్సై కీర్తి రాజు వెల్లడి

**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** ఇద్దరు స్నేహితులతో కలిసి కూలి పని చేసేందుకు తమిళనాడు రాష్ట్రానికి వెళ్లిన వ్యక్తి, రెండు వారాల క్రితం అక్కడే అదృశ్యం కాగా, తిరిగి ఎట్టకేలకు దుబ్బాకకు చేరుకున్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కే.కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక రెండు పడక గదుల సముదాయంలో చాంద్ పాషా, ఇబ్రహీం, ప్రవీణ్ అనే ముగ్గురు వ్యక్తులు కూలి పని చేసేందుకు తమిళనాడు రాష్ట్రంలోని మధురైకి నెల రోజుల క్రితం వెళ్లారు. అక్కడ రెండు వారాలు పనిచేసిన అనంతరం వీరు ముగ్గురు దుబ్బాకకు తిరిగి వస్తున్న క్రమంలో కల్లుకు బానిసై, మతిస్థిమితం తప్పినట్టు ప్రవర్తిస్తున్న చాంద్ పాష చెన్నైలోని ఎగ్మోర్ రైల్వేస్టేషన్లో అదృష్టమయ్యాడు. దీంతో మిగతా ఇద్దరు స్నేహితులు ఇబ్రహీం, ప్రవీణ్ అక్కడి పోలీస్ స్టేషన్లో తమ స్నేహితుడు అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేసి, దుబ్బాకకు తిరిగివచ్చారు. అనంతరం చాంద్ పాషా కుటుంబ సభ్యులకు జరిగిన విషయాన్ని తెలిపారు. దీంతో అదృశ్యమైన వ్యక్తి కుటుంబ సభ్యులు దుబ్బాక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించగా, దుబ్బాక పోలీసులు వారిని పూర్తిగా విచారించి, అక్కడ జరిగిన ఘటనపై ఆరా తీశారు. పోలీసుల



సూచనతో ఇద్దరు వ్యక్తులు, అదృశ్యమైన వ్యక్తి కుటుంబ సభ్యులు చెన్నై వెళ్లి, అక్కడి ఎగ్మోర్ ప్రాంతంలో గాలింపు చేపట్టారు. అదృశ్యమైన చాంద్ పాషా వారం రోజులపాటు వివిధ రైళ్లలో ప్రయాణిస్తూ, ఎట్టకేలకు రెండు రోజుల క్రితం కాచిగూడ రైల్వే స్టేషన్ చేరుకొని, బంధువుల ఇంటికి వెళ్ళాడు. వెంటనే అక్కడి బంధువులు చాంద్ పాషా క్షేమ సమాచారాన్ని, అతని కుటుంబ సభ్యులకు చేరవేసి, శుక్రవారం ఉదయం దుబ్బాక తీసుకువచ్చారు. దుబ్బాక పోలీసుల సమక్షంలో చాంద్ పాషను కుటుంబ సభ్యులకు అప్పగించడంతో అదృశ్యం కథ సుఖాంతమైంది.

## విద్యతోనే సమాజంలో గుర్తింపు



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 19:** శివ్వంపేట మండలం పాంబండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ సరస్వతి మాత విగ్రహం ప్రతిష్టించుకుని 7 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించిన అక్కమొల్ల మైసయ్య సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో ఈ రోజున సరస్వతి విగ్రహాన్ని పాఠశాలలో ప్రతిష్టించామని గుర్తు చేశారు,ప్రతి సంవత్సరం ఈ రోజును పండుగల జరుపుకుంటున్నామని, ఉపాధ్యాయులను సన్మానించుకోవడం జరుగుతుంది అని, అలాగే విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశామని వారు అన్నారు, ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు ఉపాధ్యాయులు వామన శర్మ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని విద్యతో నే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో సదాన కుమార్,శ్రీధర్ రావు, చెన్నానాయక్, వేణుగోపాల్ రెడ్డి, జగదీశ్వర్, శ్రీవాణి, విద్యార్థులు పాల్గొన్నారు

## మెనూ ప్రకారం వండాలి

-జిల్లా కలెక్టర్ ఆకస్మిక పరిశీలన

మధ్యాహ్న భోజనంపై ఆగ్రహం

**సిద్దిపేట రూరల్ ,సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) :** అన్నం పరబ్రహ్మ స్వరూపం కాబట్టి అన్నం వృధా చేయవద్దని ,అన్ని కూరలు తినాలని, పౌష్టికాహారం శరీరానికి



ఎంతో అవసరమని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ హైమావతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ,జూనియర్ కళాశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెనూ ప్రకారం వండకుండా కేవలం అన్నం, పప్పు చారు, గుడ్డు మాత్రమే వండినందుకు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మిక్స్ వెజిటేబుల్ కూర తప్పనిసరిగా వండాలని సిబ్బందిని హెచ్చరించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రాంగణంలోని కిచెన్ గార్డెన్ను పరిశీలించిన కలెక్టర్, మునగ మొక్కలు తప్పనిసరిగా పెంచాలని సూచించారు. కుట్టుమిషన్ శిక్షణ గదిని పరిశీలించి, బాలికలకు కుట్టు శిక్షణ ఇవ్వడం చాలా ముఖ్యమని టీచర్లకు సూచనలు ఇచ్చారు. అటెండెన్స్ రిజిస్టర్ను కూడా తనిఖీ చేశారు. అనంతరం ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి మధ్యాహ్న భోజన ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని వంట సిబ్బందిని ఆదేశించారు. కాలం చెల్లిన పదార్థాలు వాడకూడదని హెచ్చరించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు ఇష్టంగా భోజనం చేసేలా రుచికరంగా వండాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హాస్టల్ వార్డెన్ మరియు వంట సిబ్బందిని హెచ్చరించారు.

# రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసిన చరిత్ర గత పాలకులదే

- ప్రజా పాలనలో రెవెన్యూ వ్యవస్థకు పూర్వ వైభవం
- అంకిత భావంతో జీపివోలు పని చేయాలనీ హితవు
- పోతారెడ్డి పేట జీపివో కి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**దుబ్బాక ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించిన చరిత్ర గత బిఆర్ఎస్ పాలకుల దేనిని సిద్దిపేట జిల్లా డిసిసి కార్యదర్శి ఏలూరి కమలాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెవెన్యూ గ్రామ పంచాయతీలకు జిపిఓ లను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోతరెడ్డి పేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి గ్రామాల్లో తిరిగి రెవెన్యూ వ్యవస్థ ను పునరుద్దరణ చేయడానికి కృషి చేయడం సంతోషకరమన్నారు. ఈ వ్యవస్థ వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గత పాలకులు గ్రామాల్లో బ్రిటిష్ కాలం నాటి నుండి వారి తరతరాలుగా పని చేస్తున్న మాస్కుర్ ( వి ఆర్ ఏ ) వ్యవస్థను రద్దు చేసిన చరిత్ర వారికే దక్కుతుందని, గ్రామాల్లో ఏ సమాచారం కావాలన్నా అధికారులు మొదటి వీరి నుంచే అడిగితెలుసుకునే పరిస్థితి ఉండేదన్నారు.సీఎం చొరవతో మళ్ళీ రెవిన్యూ గ్రామ పంచాయితీలకు పూర్వ వైభవం తీసుకొచ్చారని,



జీపీవో లు విధుల్లో ఎలాంటి తప్పిదాలు లేకుండా గత తప్పిదాలు పునరావృతం కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి నిష్పక్షపాతంగా సేవలు అందించాలని కోరారు. అనంతరం నూతనంగా పోతారెడ్డి పేటకి జీపివో గా నియామకమైన యాదగిరి ని శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి సిద్దిపేట జిల్లా మైనార్టీ విభాగం జనరల్ సెక్రెటరీ హైమద్, కమిటీ సభ్యులు స్వామి , సీనియర్ నాయకులు బోయిని పరుశురాములు, మాస్తి సిద్ధిరాములు మైదారి కిషోర్, మహిపాల్ యాదవ్, కర్రోల్ల చిన్న కాళిదాస్, ఉప్పరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జక్కాపూర్ గ్రామంలో ఫ్రైడే-డ్రై డే,

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) :** వర్షాకాలంలో నీరు నిల్వచేయడం వల్ల వ్యాపించే సీజనల్ వ్యాధులను నివారించడం, దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు నారాయణరావుపేట మండలం, జక్కాపూర్ గ్రామంలో శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. .ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్లలోపల, బయట నిల్వ నీరు, పనికిరాని చెత్త చెదారాన్ని తొలగించి ప్రజలకు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులు పరిశీలించారు. ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ ప్రగతిని బట్టి ప్రభుత్వం నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో



తహశీల్దార్ జయంత్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్ రావు, మండల హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్ ,కాంగ్రెస్ నాయకులు చింతల రాజ్ వీర్, మాట రాజు, రాగుల అశోక్, పల్లె పర్శరాములు, ఏండి ఇబ్రహీం, తీగల భాస్కర్, చుంచు కనకయ్య, నిరుగొండ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జన్మదిన సేవా పక్షం

స్వచ్ఛ భారత్ లో భాగంగా వీధుల పరిశుభ్రత


బతుకమ్మ పండుగకు తగిన ఏర్పాట్లు చేయాలని బీజేపీ డిమాండ్

**కొమురవెల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సేవాపక్షం లో భాగంగా కొమురవెల్లి మండల కేంద్రంలోని వీధులలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు బూర్గోజు స్వరూప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస వర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ నెల ఎంగిలి పూల బతుకమ్మ నుండి సద్దుల పండుగ సందర్భంగా గ్రామాలన్నింటిలో వీధి దీపాలు, పరిశుభ్రత అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు తగిన సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కుడికుడి మల్లేశం, దండ్యాల బిక్షపతి రెడ్డి, వగలబోయిన నారాయణ, బ్రాహ్మణపల్లి బాబు, గీత సెల్ జిల్లా



కన్వీనర్ ఘనబోయిన శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల్ దేవి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మద్దికుంట కరుణాకర్, ఈగ కనకయ్య, యువమోర్చా మండల అధ్యక్షుడు సానాది కరుణాకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు బచ్చలి రాజు, మండల కార్యదర్శి కొంతం రాజు, బూత్ అధ్యక్షులు దండు బాలచందర్, చల్లా రమణారెడ్డి, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి నరేడ్ల నరేందర్ రెడ్డి, బక్కి బాలనర్సు తదితరులు పాల్గొన్నారు

## బీసీవై పార్టీలో పలువు చేరిక




**నంగునూరు సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పలువురు నాయకులు శుక్రవారం నాడు భారత చైతన్య యువజన రాష్ట్ర నాయకులు చక్రదర్ గౌడ్ ఆధ్వర్యంలో బిసివై పార్టీలో పలువురు యువకులు చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ బీసీవై పార్టీ అభివృద్ధి కోసం కృషి ప్రతిజ్ఞ చేశారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభకు తరలిన నాయకులు




**సిద్దిపేట , సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) :** ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే సుప్రీంకోర్టు కేసును వెంటనే విరమించాలి, కుట్రలకు పాల్పడితే సహించబోము కోరుతూ తలపెట్టిన లంబాడీల ఆత్మగౌరవ సభలో పాల్గొనేందుకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వేలాది లంబాడి నాయకులు తరలివెళ్లారు. గోర్ బంజారా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భూక్యా బిక్షపతి నాయక్ మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే సుప్రీంకోర్టు కేసును వెంటనే విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, సతీష్ నాయక్, కృష్ణ నాయక్, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అడుగు స్వచ్ఛత వైపు



**సిద్దిపేట , సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) :** పట్టణ ప్రజలు చెత్తను వేరు చేసి చెత్త బండికి ఇచ్చి ప్రతి అడుగు స్వచ్ఛత వైపు వేయాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హీ సేవా 2025 లో భాగంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి చౌరస్తా వద్ద శ్రమదానం నిర్వహించారు. ఫుట్‌పాత్‌లపై పెరిగిన పిచ్చి గడ్డి తొలగించడంతో పాటు ఖాళీ కుండీల్లో మొక్కలు నాటారు.దుకాణదారులు, మార్నింగ్ వాకర్స్ కూడా స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకు తడి-పొడి చెత్త వేరుచేసి అందించాలన్నారు. పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకుని సిద్దిపేటను బ్లాక్ స్పాట్ రహిత పట్టణంగా మార్చుకుందామన్నారు.

# దళిత మహిళ ఆత్మహత్యకు బాధ్యురాలైన కార్యదర్శి ని సస్పెండ్ చేయండి

- బాధిత కుటుంబాన్ని అదుకొండి
- జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ బక్కివెంకటయ్య



**దుబ్బాక ప్రతినిధి/ చేగుంట సెప్టెంబర్ 19( ప్రజా జ్యోతి)** దళిత మహిళ ఆత్మహత్యకు కారకులైన పంచాయతి కార్యదర్శి ని సస్పెండ్ చేసి నిష్పక్షపాతంగా వాచారణ చేయాలని,బాధిత కుటుంబానికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య ఆదేశించారు. చేగుంట మండలం పొలంపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి స్రవంతి వేధింపులను భరించలేక ఆత్మహత్య చేసుకున్న దళిత మహిళ కొండి లక్ష్మీ కుటుంబాన్ని శుక్రవారంనాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య పరామర్శించారు. లక్ష్మి ఆత్మహత్య కు కారణాలను ఆమె భర్త అంజయ్య,కుటుంబ సభ్యులను,గ్రామస్తుల ను ,పోలీస్, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మురికి కాలువను శుభ్రం చేయాలన్న పాపానికి పంచాయతి కార్యదర్శి స్రవంతి కులం పేరుతో దూషించి, దాడి చేసి,కాళ్ళు మొక్కించుకొని పోలీస్ స్టేషను లో కేసు పెట్టడం తోనే నా బార్య లక్ష్మీ ఆత్మహత్య చెసుకుందని మాకు న్యాయం చేయాలని రోదిస్తూ కోరారు. మంచినీటి కొరత వుందని,మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని చెప్పిన కార్యదర్శి పట్టించుకొవడం లేదని వివరించారు. దళిత మహిళ లక్ష్మి ఆత్మహత్యకు కారణమైన పంచాయతి కార్యదర్శి ని సస్పెండ్ చేయాలని,అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ చైర్మన్ కు విన్నవించారు.అధికారుల హామి ప్రకారం బాధిత కుటుంబానికి భూ పంపిణి చేయాలని,లక్ష్మీ కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలని ,ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.స్పందించిన చైర్మన్ బక్కివెంకటయ్య వేంటనే జిల్లా కలెక్టర్ కు పొన్ చెసి దళిత మహిళ లక్ష్మీ ఆత్మహత్య కు కారకురాలైన పంచాయతి కార్యదర్శి స్రవంతిని సస్పెండ్ చేసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలని ఆదేశించారు. అదే విధంగా బాధిత కుటుంబానికి ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం మొదటి విడత 4.50 లక్షల ను అందజేయాలని,భూ పంపిణి చేయాలని, ఉద్యోగం ఇవ్వాలని అదేశించారు. ప్రభుత్వ భూమిని పరిశీలించి వేంటనే పట్టా సర్టిఫికేట్ ఇచ్చి భూమి ని అందజేయాలని తహసీల్దారు శ్రీకాంత్ కు చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో దళిత నాయకులు సామాల అశోక్,కొండి స్వామి రామాయంపేట ఎస్.ఐ,యంపిడిఓ ,ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

# టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో వాస్తవం లేదు

దసరా స్పెషల్ సర్వీసుల్లోనే జీవో ప్రకారం చార్జీల సవరణ : టీజీఎస్ఆర్టీసీ




**గజ్వేల్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి)పండగుల** నేపథ్యంలో బస్సు టికెట్ చార్జీలను పెంచినట్లు జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది.టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది.ప్రధాన పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరిస్తుందని పేర్కొంది.స్పెషల్ బస్సుల్లో మాత్రమే సాధారణ చార్జీలో 50 శాతం వరకు సవరణ అమల్లో ఉంటుందని వివరించింది.టీజీఎస్ఆర్టీసీలో 2003 నుంచి ఈ పద్ధతి ఆనవాయితీగా వస్తోందని, ఇప్పుడే స్పెషల్ బస్సుల్లో కొత్తగా చార్జీలను సవరణ చేస్తున్నట్లు కొందరు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికింది. ప్రధాన పండుగులైన సంక్రాంతి, దసరా,రాఖీ పౌర్ణమి,వినాయక చవితి,ఉగాది,తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారు.ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుంది.రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయి.ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 50 శాతం వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. టీజీఎస్ఆర్టీసీలో ప్రస్తుతం 10 వేల వరకు బస్సులు సేవలందిస్తున్నాయి.పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 నుంచి 1000 వరకు స్పెషల్ బస్సులను మాత్రమే సంస్థ నడుపుతుంది. ఆ స్పెషల్ బస్సుల్లో మాత్రమే జీవో ప్రకారం చార్జీల సవరణ ఉంటుంది.మిగతా రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. బతుకమ్మ,దసరా పండుగల నేపథ్యంలో ఇప్పుడు కూడా స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతోంది.రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 తేదివరకు వరకు, అలాగే అక్టోబర్ 1,5,6 వ తేదిల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే చార్జీల సవరణను సంస్థ చేయనుంది.ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదు.పండుగల సమయాల్లో నడిచే అన్ని బస్సుల్లోనూ చార్జీలను సవరించారని కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారు.ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది .

## లారీని ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**చిన్నకోడూరు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** ఆగి ఉన్న లారీని ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని మల్లారం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది రాజిరెడ్డి, రవీందర్ లు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు కు చెందిన ముతా కార్తీక్ ఇఫ్కో ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ వ్యవసాయ పంట పొలాలకు డ్రోన్ తో మందు పిచికారి చేస్తాడన్నారు. శుక్రవారం ఉదయం అనంతసాగర్ లో మందు పిచికారి చేసి తిరిగి వస్తున్న తరుణంలో మల్లారం స్టేజి వద్దకు రాగానే ఆగి ఉన్న లారీని ఢీకొన్నాడు. ఈ ఘటన లో కార్తీక్ కు తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి పరామర్శ



**సిద్దిపేట,సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):-** ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని ప్రముఖ వ్యాపారవేత్త పరామర్శించి అండగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామానికి చెందిన రాందేని రాములు రోడ్డు ప్రమాదంలో గాయపడి మురళి కృష్ణ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయాన్ని తెలుసుకొన్న ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అతన్ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని అండగా ఉంటానని కుటుంబ సభ్యుల్లో మనో ధైర్యం నింపారు.

## ప్రతి విద్యార్థికి బయోమెట్రిక్ తప్పనిసరి

- ప్రతి స్కూల్లో ఆధార్ సెంటర్ ను అందుబాటులో ఉంచుతాం
- మండల విద్యాధికారి గజ్జల కనకరాజు



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** ప్రతి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బయోమెట్రిక్ తప్పనిసరిగా ఉండాలని జిల్లా ప్రధానోపాధ్యాయుల సమావేశం ర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గజ్జల కనకరాజు హాజరై మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థికి ఆధార్ బయోమెట్రిక్ తప్పకుండా చేయించాలని వారు సూచించారు. పాఠశాల వద్దకే ఆధార్ అప్డేషన్ సెంటర్ ఏర్పాట్లు చేస్తామని ఈ అవకాశాన్ని తప్పకుండా అందరూ వినియోగించుకోవాలని ఆధార్లో ఏమైనా పొరపాట్లు ఉన్న సంబంధిత పుట్టినరోజు సర్టిఫికెట్ ద్వారా మార్చుకోవచ్చని సూచించారు అదేవిధంగా పాఠశాలల్లో ఆన్లైన్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ముఖ గుర్తింపు అటెండెన్స్ తప్పకుండా తీసుకోవాలని సూచించారు అదేవిధంగా దౌల్తాబాద్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఒక విజన్ తో పని చేసినప్పుడే కావలసిన అభ్యసన ఫలితాలను సాధిస్తామని దీనికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ శేఖర్, కంప్యూటర్ ఆపరేటర్ పెంటయ్య, సిఆర్పిలు రాజు, నగేష్, చంద్రమౌళి ,కుమార్, పాల్గొన్నారు

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో






- 21 నుండి పూల పండుగ ప్రారంభం
- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక
- ఆడబిడ్డల సంబరాలు, అనుబంధాల వేదిక
- పూల జాతరకు పల్లెలు ముస్తాబు

**మర్కూక్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి )**ఇద్దరక్క చెల్లెళ్లు ఉయ్యాలో.. ఒక్క ఊరికిచ్చిరి ఉయ్యాలో.. ఒక్కడే మాయన్న ఉయ్యాలో.. వచ్చాన్న పోడాయే ఉయ్యాలో.... ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ... తంగేడు పువ్వప్పునే గౌరమ్మ.. ఏమేమి కాయప్పున్నే గౌరమ్మ .... రంగురంగుల పూలు. సన్నాయి మించిన చప్పట్లు.. కోకిలమ్మ రాగాలు.. చెమట చుక్కల పదాలు.. నెమలి నాట్యాలు.. తీరోక్క కొత్త బట్టలు.. పాడిపంటలు ఇంటికొచ్చేవేళ ఇవన్నీ బతుకమ్మ పండుగ సంబరాలు.. బతుకమ్మ పండుగ వస్తే చాలు ఆడబిడ్డలు ఆనందంలో మునిగిపోతారు. ఏడాది గాద బాధలను మర్చిపోయి తొమ్మిది రోజులు బతుకమ్మ వైభోగంలో మునిగి తేలుతారు. తొమ్మిది రోజులపాటు బొడ్డెమ్మ, మరో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను తెలంగాణ ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఎంగిలి మెతుకులతో మొదలైన పువ్వుల జాతర సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ముగిస్తుంది. ఈనెల 21 నుంచి ప్రారంభమై 30న సద్దుల బతుకమ్మతో పండుగ ముగుస్తుంది. బతుకమ్మకు మంత్రాలు ఉండవు.. కలిసి పాడుకునే పాటనే మంత్రం.. బతుకమ్మకు గుడులు ఉండవు.. నలుగురు గుమ్మ గుడినచోటే గుడి.. నాలుగు చేతులు కలిస్తే ఆట.. జన జీవన సౌందర్యమే బతుకమ్మ.. కలిసి బతుకమ్మ అనే పండుగ. పండుగ ఇక ఉత్సవం అనే బోధించే పండుగ ప్రపంచంలో ఇదొక్కటే కావచ్చు. రోజుకో నైవేద్యం.. బతుకమ్మ పండుగకు తొమ్మిది రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలను సమర్పిస్తారు. రోజుకొక తీరుతో గౌరమ్మను కొలుస్తారు. ఎంగిలి పువ్వు బతుకమ్మ...మొదటి రోజు మహాలయ అమావాస్య రోజు బతుకమ్మ వేడుక ప్రారంభమవుతుంది. దీని పెత్తర అమావాస్య అంటారు. నువ్వులు బియ్యం పిండి నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు. అటుకుల బతుకమ్మ... రెండో రోజు అశ్వయుజ శుద్ధ ప్రాద్యమి నాడు అటుకుల బతుకమ్మగా కొలుస్తారు. సప్పిడి పుప్పా బిళ్ళ, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు. ముద్దపప్పు బతుకమ్మ... మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ అని అంటారు. ముద్దపప్పు బెల్లం పాలుతో కలిపి నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు. నానే బియ్యం బతుకమ్మ.. నాలుగో రోజు నానే బియ్యం బతుకమ్మ అని అంటారు. నానేసిన బియ్యం పాలు బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు. అట్ల బతుకమ్మ... ఐదో రోజు అట్ల బతుకమ్మ అంటారు. అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు. అలిగిన బతుకమ్మ... ఆరో రోజు అలిగిన బతుకమ్మ అంటారు. ఈరోజు అశ్వయుజ పంచమి నైవేద్యమేమి సమర్పించారు.వేపకాయల బతుకమ్మ... ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ అంటారు. బియ్యం పిండిని బాగా వేయించి వేప పండ్లుగా తయారు చేసి నైవేద్యంగా పెడతారు. వెన్నముద్దల బతుకమ్మ... ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ అంటారు. ఈరోజు నువ్వులు వెన్నే లేదా నెయ్యి బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు. సద్దుల బతుకమ్మ...తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ అంటారు. అశ్వయుజ అష్టమి నాడు అదే రోజు దుర్గాష్టమి జరుపుకుంటారు. ఐదు రకాల నైవేద్యాలు తయారుచేస్తారు. సాయంత్రం పాటలు పాడుతూ ఆటలాడుతూ చెరువు వద్ద కూడా బతకమ్మ ఆట అడి చెరువులోని నిమజ్జనం చేస్తారు. ఆ తర్వాత చక్కెర రొట్టెతో చేసిన మలీద అనే వంటకాన్ని బంధువులకు పంచి తింటారు. ఆ తర్వాత ఖాళీ పళ్లెం (తంబాలం) తో పాటు ఇంటికి చేరుతారు.

## చేర్యాల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన హుస్నాబాద్ ఏసిపి చేర్యాల




సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):హుస్నాబాద్ ఏసిపి సదానందం శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా చేర్యాల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులు, పార్ట్-2 మ్యాప్, గత మూడు సంవత్సరాల నేరాల పట్టికలను పరిశీలించారు. అలాగే చేర్యాల సిఐ దర్యాప్తు చేసిన సిడి ఫైల్స్‌ను పరిశీలించి, పారదర్శకంగా విచారణ జరపాలని సూచనలు ఇచ్చారు.ఏసిపి మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజల్లో అవగాహన పెంచి, సర్కిల్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చైతన్యం కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో యువతతో పాటు ప్రజలందరికీ అప్రమత్తత అవసరమని తెలిపారు. అదేవిధంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల చలామణిని అదుపు చేసేందుకు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐలు షేక్ మహబూబ్, నవీన్, కొమురవెల్లి ఏఎస్ఐ సత్యనారాయణ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసేది ఉపాధ్యాయుడు




**కొండపాక: సెప్టెంబర్ 19.. ప్రజా జ్యోతి ...ఊపిరి** ఉన్నంతవరకు విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసేది ఉపాధ్యాయుడని కుకునూర్ పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో మండల వనరుల కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలో పనిచేస్తున్న సుమారు వంద మంది ఉపాధ్యాయులందరికి మాజీ ఎస్ ఎం సి చైర్మన్ మల్లం ఐలయ్య,పి ఎన్ ఆర్ ట్రస్ట్ ఛైర్మెన్ పోల్కం పల్లి నరేందర్ సహకారంతో సన్మానంచేసి మెమోంటోను అందచేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంఇఓ సత్తయ్య,మల్లం ఐలయ్య,నరేందర్ లు మాట్లాడుతూ బాల్య దశ నుంచే క్రమశిక్షణ సంస్కారం అందచేస్తూ దేశానికి మంచి పౌరులుగా తీర్చి దిద్దేది ఉపాధ్యాయులకే దక్కుతుందన్నారు.మండలంలో ఉన్న ఉపాధ్యాయులంతా చిత్తశుద్దిదో ,అంకిత భావంతో పనిచేస్తూ పేద పిల్లలకు విద్యాబుద్ధులు అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.దృఢ సంకల్పంతో చేస్తున్న కృషి చేస్తూ మండలాన్ని ఆదర్శంగా తయారు చేద్దామని పిలుపునిచ్చారు.మండలంలో ఉపద్యాయులందరి కృషి వల్లనే మంచి ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. అదేస్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. మండలాన్ని రాష్టంలో ప్రథమ స్థానంలో ఉంచడానికి కృషిచేయాలన్నారు.కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,అజీమోద్దీన్,రాజు,నరేష్ ,వేద పాఠశాల కరస్పాండెంట్ సంతోష్,సీఆర్ పి. సంతోష్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగడి కిష్టాపూర్ పాఠశాల తనిఖీ



**మర్కూక్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి )** మండలంలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ విద్య బోధనపై ఆరా తీశారు. పిల్లల చదువుకు ఫిదా అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం ఉంటుందని తెలిపారు పిల్లలకు ఉపాధ్యాయులు అర్థమయ్యే విధంగా విద్య బోధన చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రతను చూసి డిఇఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పనితీరు పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బాలకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీల పేరుతో మోసం చేసే సహించం

-పెత్తందారీ వ్యవస్థ ఇక గతమే -దసరా తర్వాత సంపూర్ణ కార్యాచరణ

-భారత చైతన్య యువజన పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్



**సిద్దిపేట,సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):-** బహుజన వాదం అంటూ తిరుగుతూ బీసీలను మోసం చేస్తున్న వారికి ఇక కాలం చెల్లిందని,బి సి ల పేరుతో రాజకీయాలు చేస్తూ ఆర్థిక వనరులు సమకూర్చుకునే వారి పని పడతామని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకులు గాదగోని చక్రధర్ గౌడ్ అన్నారు. మెజార్టీ సంఖ్యలో ఉన్న బీసీలకు రాజ్యాధికారం రావాలన్నదే లక్ష్యంగా తదుపరి కార్యాచరణ ఉండబోతుందన్నారు. శుక్రవారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలానికి చెందిన పలువురు యువకులు చక్రధర్ గౌడ్ సమక్షంలో బీసీవై పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ పదవులు పొందే అవకాశం ఉన్న బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని చూడలేక కాంగ్రెస్ ను వీడితే , బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని గమనించి బి సి వై పార్టీలో చేర్చుకున్న రామచంద్ర యాదవ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల బలమెంతో చూపబోతున్నామన్నారు. తనతో పాటు అధికార కాంగ్రెస్ పార్టీని వదిలి బీసీల బలగం ఎంతో వాటా కూడా అంతే కావాలంటూ శివ గౌడ్, శ్యామ్ లాంటివారు తనతో కలిసి రావడం సంతోషంగా ఉందన్నారు. బీసీవై పార్టీతోనే బడుగుల బతుకుల్లో వెలుగులు నిండుతాయని తాను సంపూర్ణంగా నమ్ముతున్నానన్నారు. బూతు తదుపరి మొదలవుతుందన్నారు. బీసీల ఓట్ల కోసం ఆయా పార్టీలు వెంపర్లాడడం తప్పితే బీసీల అభివృద్ధి కోసం చేసింది ఏమి లేదన్నారు. భారత చైతన్య యవజన పార్టీ కులమతాలకు అతీతమని, సమాజం పట్ల స్పృహ కలిగిన యువతరానికి బీసీవై తోడుగా ఉంటుందన్నారు. పెత్తందారి వ్యవస్థకు కాలం చెల్లిందని, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మోచేతి నీళ్ల తాగే అవసరం ఇక లేదని ఆయా పార్టీలు బీసీలను వాడుకొని చేస్తున్న మోసాలను బయటపెడతామన్నారు. ప్రజా ఉద్యమాలలో బీసీవై ముందు వరుసలో ఉంటుందని, ఈ క్రమంలో నమోదయ్యే అక్రమ కేసులు అణిచివేతలను ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యే ముందుకు వచ్చామన్నారు. బీసీవై పార్టీలో చేరితే సంక్షేమ పథకాలు దక్కవని బెదిరింపులకు గురి చేస్తున్నారని, సంక్షేమ పథకాలు పొందడం ప్రజలుగా తమ హక్కు అని పోరాటాల ద్వారా హక్కులను, సంక్షేమ పథకాలను సాధించుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఇతోదికంగా కృషి చేస్తుంటే కొంతమంది కలెక్టర్ ను బదిలీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, నిజాయితీ కలిగిన అధికారులకు అండగా తాముంటామన్నారు. కొంతమంది అధికారులు ఆయా పార్టీ నాయకుల మోచేతినీళ్లకు ఆశపడి ఊడిగం చేస్తున్నారని వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టేది లేదన్నారు. సమస్యలు ఎక్కడ ఉంటే తామక్కడుంటామని, సమస్యల పరిష్కారం అయ్యేవరకు ఎన్ని అక్రమ కేసులు నమోదైనా, ఎంత ఇబ్బందులకు గురిచేసినా తమ అడుగు ముందుకే పడుతాయన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సేవలు



- రోగులకు మెరుగైన వైద్యం అందించాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
- కోర్టు భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ హైమావతి



**దుబ్బాక, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు ప్రైవేటుకు ధీటుగా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. శు క్రవారం నాడు దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్ పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న వైద్య సేవలు పరిశీలించి మహిళల ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక వైద్య నిపుణులచే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో 14 రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. రామక్కపేట గ్రామంలో 25 ఏండ్లో సాంక్షన్ కాగా 18 గ్రౌండింగ్,7 ఇండ్లు కట్టుకోవడానికి సుముఖంగా లేరని లెటర్ ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇల్లు నిర్మించుకోవడానికి సుముఖంగా లేని వారిని గుర్తించి ఇతర లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా ఎంపీడీఓ కార్యాలయం సందర్శించగా మండలంలో 395 మంజూరు అయ్యాయని, వాటిలో 301 ఇండ్లు మార్కింగ్ చేసినట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. అంతేకాకుండా దుబ్బాక మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు 346 సాంక్షన్ కాగా 224 ఇండ్లు మార్కింగ్ అయ్యాయని, పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు వంద శాతం పనులు పూర్తి చేయాలని ఎంపీఓ నరేందర్ రెడ్డిని ఆదేశించారు. లచ్చపేట వార్డులో దుబ్బాక కోర్టు పక్కా భవన నిర్మాణానికి గాను కేటాయించిన మూడున్నర ఎకరాల స్థలం పరిశీలించి చదును చేసి హద్దులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ కు ఆదేశించారు. ఆమె వెంట ఎం.ఆర్.ఓ. సంజీవ్, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి.



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 19:** ప్రజా జ్యోతి యువత రాజకీయాల్లోకి సమాజంలో మార్పుకు నాంది పలకాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి పేర్కొన్నారు. అఖిలా రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుబ్బాకలో నిర్వహించ తలపెట్టిన రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆయన పలువురు నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సమాజ సేవలో ముందుకు సాగడానికి రాజకీయాలు ఒక సరైన వేదికగా ఉపయోగించుకోవాలని కోరారు. దానికి సంబంధించిన మెలకువలను నేర్పించాలని ఉద్దేశంతో యువకులకు అఖిలరాజు ఫౌండేషన్ శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకొని రాజకీయాలలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. దేశ జనాభాలో యువత ఎక్కువ మొత్తంలో ఉన్నప్పటికీ రాజకీయాలకు దూరంగా జీవనం గడుపుతున్నారని, ఇలాంటి పరిస్థితి మారడానికి ఈ శిక్షణా శిబిరం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంభు లింగం, గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

వికలాంగులకు ఆరువేల రూపాయల పెన్షన్ వెంటనే అమలు చేయాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగాళ్ల రవి



**రాయపోల్ సెప్టెంబర్ 19** ప్రజా జ్యోతి . మండల కేంద్రంలో శుక్రవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి కార్యవర్గ సమావేశం ను శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రవికార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షునిగా మసాన్ పల్లి ప్రభాకర్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు అయ్యగల్ల రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి, వరుసగా 20 నెలలు గడుస్తున్నా అమలు చేయలేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత అధికార పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగార్ల రవి డిమాండ్ అధ్యక్షుడిగా నాపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు . నా వంతు కృషితో వికలాంగుల హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం లబ్దిదారుల పక్షాన పనిచేస్తాను అని అన్నారు. ఉపాధ్యక్షుడు కుమ్మరి యాదగిరి గల్వా సంతోష్ రెడ్డి.ప్రధాన కార్యదర్శి సొక్కం నర్సింలు, కార్యదర్శి ఆరేపల్లి నాగరాజు, కోశాధికారి గట్టు బిక్షపతి, అధికార ప్రతినిధిగా పటాన్ అలీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు అరికెల సత్తయ్య, సలహాదారులు కుమ్మరి స్వామి, ఇప్ప నారాయణ, సభ్యులు తుప్పతి మల్లేశం,పొట్టోళ్ళ మల్లేశం, రామెల్ల బిక్షపతి, స్వామి, అరిగే యాదయ్య, ఇప్ప రాములు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

చేర్యాల సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి): తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ చేర్యాల విద్యార్థులకు క్రమశిక్షణ, స్వీయ విశ్వాసం, మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు,గుడ్ టచ్,బ్యాడ్ టచ్,మత్తు పదార్థాలు,ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా వాడకంపై హుస్నాబాద్ ఏసీపీ ఎస్. సదానందం ఆధ్వర్యంలో, చేర్యాల సీఐ శ్రీను, హుస్నాబాద్ షీ టీమ్ బృందం సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ సదానందం మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, సమయాన్ని సద్వినియోగం చేసుకున్నవారు మాత్రమే ఉన్నత స్థానాల్లో నిలుస్తారని చెప్పారు. విద్యలో ఏకాగ్రత, క్రమశిక్షణ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమ చేపట్టినట్లు తెలిపారు.మహిళలు,పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు,ఫోక్సో చట్టం, గృహ హింస, వరకట్నం, మానవ అక్రమ రవాణా వంటి అంశాలతో పాటు డ్రగ్స్, గంజాయి వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సోషల్ మీడియా దుష్ప్రభావాలు, సైబర్ మోసాల నుండి ఎలా జాగ్రత్తపడాలో విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా షీ టీమ్ విధులు, భరోసా సెంటర్, స్నేహిత మహిళా సెంటర్‌లో లభించే సేవల ప్రాముఖ్యతను కూడా తెలియజేశారు.వేధింపులు ఎదురైనప్పుడు వెంటనే డయల్ 100కు, సిద్దిపేట షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434, మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఫిర్యాదుదారు పేరు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నరసింహాచారి, ఉపాధ్యాయులు, ఏఎస్ఐ సదయ్య,మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళు కృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు




# జనగామ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ టోర్నమెంట్

**చేర్యాల,సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):** జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరగనున్న వాలీబాల్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులుగా రావాలని జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి లకు శుక్రవారం హైదరాబాదులో యువజన కాంగ్రెస్ నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు.యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చేర్యాల మండలం కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సెప్టెంబర్ 26, 27, 28 తేదీలలో నిర్వహించనున్న ఈ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం కావడానికి ప్రధాన అతిథులుగా హాజరై సహకరిస్తామని ముగ్గురు నాయకులు హామీ ఇచ్చారని తెలిపారు. సిద్దిపేట,జనగామ జిల్లాల యువకులు వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, దూల్మిట్ట మండల యువజన అధ్యక్షులు దారావత్ సుమన్, చేర్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి చింతల మల్లేశం, నాయకులు తాడేం రమేష్, ఎండి నాజర్, గదరాజు సురేందర్ పాల్గొన్నారు.




# పోషణ మాసం ఆరోగ్య రక్షణే లక్ష్యం

...ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి




**మిరుదొడ్డి, సెప్టెంబర్ 19, ( ప్రజా జ్యోతి ) :** పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని మాదన్నపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భంలోని శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించే వరకు ఆ తరువాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో మేలు చేకూరుతుందని ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని చిన్నారులు, గర్భిణులు,బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నామన్నారు. అయినప్పటికీ కొన్ని కుటుంబాలు వీటిని అందిపుచ్చుకోవడం లేదు. కొందరు తల్లిదండ్రులు కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా తమ పిల్లలకు పౌష్టికాహారం అందించలేకపోతున్నారు. రోజువారీ కూలీలుగా పనిచేసే కుటుంబాలు పోషణ విషయంలో తగిన శ్రద్ధ చూపడం లేదు. ఇటువంటి కుటుంబాలకు పోషణ మాసోత్సవాల్లో పోషకాహారం అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సీతారాం రెడ్డి, అంగన్వాడి టీచర్లు రెడ్డిపల్లి సుజాత , యాదమ్మ, ఏఎన్ఎం, లక్ష్మి,ఆశ వర్కర్ లావణ్య, తదితరులున్నారు.

## ప్రాథమిక పాఠశాలల బలోపేతమే ఎస్ జి టి యు లక్ష్యం

**- ఎస్ జి టి యు జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీనివాస్ వెల్లడి**



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** దౌల్తాబాద్ మండలంలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన పదోన్నతుల కారణంగా ప్రాథమిక పాఠశాలలో దాదాపుగా 4500 మందికి పదోన్నతులు వచ్చినందున ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని తద్వారా విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడే అవకాశం ఉందని అందువల్ల వెంటనే తరగతికి ఒక ఉపాధ్యాయుడు మరియు ప్రధానోపాధ్యాయుడు లను నియమించాలని ఎస్ జి టి యు జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీనివాస్ మరియు జిల్లా కార్యదర్శి శ్రీధర్ రెడ్డి మండల అధ్యక్షుడు గారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . దౌల్తాబాద్ మండలంలో అన్ని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...విద్యారంగానికి ప్రాథమిక పాఠశాలలే పునాది అని కానీ ప్రభుత్వాలు ప్రాథమిక విద్యారంగంపై సరైన దృష్టి సారించడం లేదని ఒకరు లేదా ఇద్దరు టీచర్లు కలిసి ప్రధానోపాధ్యాయ బాధ్యతలు నిర్వర్తిస్తూ 18 సబ్జెక్టులు బోధిస్తే నాణ్యమైన విద్య ఎలా అందుతుంది అని ప్రశ్నించారు. కనీసం ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఒక ప్రధానోపాధ్యాయుడు నియమించి పర్యవేక్షణ పటిష్టంగా చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శాసనమండలి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రవీణ్ రెడ్డి, మరియు జిల్లా నాయకులు వెంకటయ్య ,ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ మరియు రామలింగం, ఆర్థిక పర్యవేక్షకులు మరియు బెజ్జంకి అధ్యక్షుడు రాజేందర్, పాల్గొన్నారు.

## ధర్మవీర్ యోగా శిక్షణ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**హుస్నాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**హుస్నాబాద్ పట్టణంలో శివాజీ నగర్ దేవస్థానం దగ్గర ధర్మవీర్ యోగా శిక్షణ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా డీజే పెట్టకుండా పొల్యూషన్ ఇబ్బంది లేకుండా పూర్వము బతుకమ్మ పండుగ పాటలు పాడుతూ ఉత్సాహంగా ధర్మవీర యోగ శిక్షకురాలు అయిలేని అనిత దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ సాధకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆకుల రజిత, మాజీ కౌన్సిలర్ లు చిత్తారి పద్మ, కొంకటి నళిని, వాల సుప్రజ, బోజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రామ నామమే శాశ్వతం

రామకోటి వ్రాయండి, వ్రాయించండి. తరించండి

జీవితంలో ఏదీ శాశ్వతం కాదు, చేసుకున్న పుణ్యం తప్ప

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

రామ నామమే శాశ్వతం

రామకోటి వ్రాయండి, వ్రాయించండి. తరించండి

జీవితంలో ఏదీ శాశ్వతం కాదు, చేసుకున్న పుణ్యం తప్ప

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**రాయపోల్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి** శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కోట్లాది సంఖ్యలో లిఖించిన రామనామలతో అద్దాల మందిరంలో కొలువైన శ్రీ సీతారామచంద్రుల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్థ అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందన్నారు. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. రామకోటి రామ నామాలను లిఖించి తరించాలన్నారు. వ్రాయని వారు ఉంటే ఉంటే రామకోటి కార్యాలయంలో రామకోటి పుస్తకాన్ని తీసుకోవాలన్నారు. పుట్టేటప్పుడు ఏదో సాధించాలని, పిడికిలి బిగించి మరీ ప్రాణం పోసుకుంటామని, పోయేటప్పుడు సాధించింది ఏమి కూడా తీసుకుపోలేదని అరచేతిని ఆకాశానికి, చూపించి ప్రాణాలు వదిలేస్తామన్నారు. జీవితంలో ఏది శాశ్వతం కాదన్నారు. నీవు చేసినమంచి పని తప్ప అని రామభక్తులకు సందేశాన్ని ఇచ్చారు.ప్రజా జ్యోతి శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కోట్లాది సంఖ్యలో లిఖించిన రామనామలతో అద్దాల మందిరంలో కొలువైన శ్రీ సీతారామచంద్రుల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్థ అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందన్నారు. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. రామకోటి రామ నామాలను లిఖించి తరించాలన్నారు. వ్రాయని వారు ఉంటే ఉంటే రామకోటి కార్యాలయంలో రామకోటి పుస్తకాన్ని తీసుకోవాలన్నారు. పుట్టేటప్పుడు ఏదో సాధించాలని, పిడికిలి బిగించి మరీ ప్రాణం పోసుకుంటామని, పోయేటప్పుడు సాధించింది ఏమి కూడా తీసుకుపోలేదని అరచేతిని ఆకాశానికి, చూపించి ప్రాణాలు వదిలేస్తామన్నారు. జీవితంలో ఏది శాశ్వతం కాదన్నారు. నీవు చేసినమంచి పని తప్ప అని రామభక్తులకు సందేశాన్ని ఇచ్చారు.

# సర్ సివి రామన్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



**హుస్నాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని సర్ సివి రామన్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలను పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు జరుపుకోవుడం జరిగింది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు గొప్ప నిదర్శనమైన బతుకమ్మ పండగకు పాఠశాలలో విద్యార్థులు జరుపుకోవడం సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి అన్నారు. విద్యార్థులు వివిధ రంగులతో కూడిన పుష్పాలు బంతి, గునుగు, పట్టుకుచ్చులు, తంగేడు, గులాబీ మొదలగు పుష్పాలతో బతుకమ్మను పేర్చి ఆడుకున్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని, ఆడపడచులంతా 9 రోజులు శాస్త్రోకంగా బతుకమ్మను పేర్చడం ఆనవాయితి అన్నారు. తెలంగాణ సంస్కృతిని చాటే విధంగా బతుకుమ్మ పండుగ నిలుస్తుందని, పిల్లల నుండి పెద్దల వరకు ఆనందోత్సాహలతో జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. ఈ బతుకమ్మ పండుగ అందరికీ సుఖసంతోషాలు, భోగభాగ్యాలు అందించాలని అన్నారు. పాఠశాలలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కలిసి ఆడి పాడారు. పాఠశాలలో ముందస్తు బతుకమ్మను నిర్వహించి విద్యార్థులకు సంస్కృతి




సాంప్రదాయాలు నేర్పుతున్నందుకు తల్లిదండ్రులు హార్శం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి


– ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

– కళాశాల ప్రిన్సిపల్ మధు శ్రీ వాస్తవ వెల్లడి




**దౌల్తాబాద్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినట్లు అయితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధు శ్రీవాస్తవ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల దౌల్తాబాద్ నందు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మధు శ్రీవాస్తవ మాట్లాడుతూ.... విద్యార్థిని విద్యార్థులు చదువులో ముందుండటమే కాకుండా క్రీడలలోనూ కళా, సాహిత్య - సాంస్కృతిక రంగాలలోనూ రాణించాలని, క్రమశిక్షణతో పాటుగా ఉత్సాహభరితంగా మున్ముందుకు సాగుతూ ఎంతో మరెంతో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని కాంక్షించడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలుగు అధ్యాపకులు రాజు గత సంవత్సర వార్షిక పరీక్షలలో తెలుగులో అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థిని విద్యార్థులను ఒక్కొక్కరికి వెయ్యినూటపదహార్లు నగదు ప్రోత్సాహకం ఇచ్చి విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సత్కరించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, లక్ష్మీనారాయణ, దయానంద్, శ్రీనివాసరెడ్డి, మంగ్తా నాయక్, శివకుమార్, సంపత్, శ్రీనివాస్, భాగ్యమ్మ, రమ్య, నాగేశ్వరరావు, పవన్ కుమార్ మరియు అధ్యాపకేతర బృందం పాల్గొనడం జరిగింది.

## ఆన్లైన్ బెట్టింగ్ స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి



**సిద్దిపేట ,సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) :** సిద్దిపేట పట్టణం లోని గాంధీ చౌరస్తా వద్ద ఆన్లైన్ బెట్టింగ్ స్థావరంపై టాస్క్ ఫోర్స్, వన్ టౌన్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు అదుపులోకి రాగా, నలుగురు పరారయ్యారు. ఇరవై నాలుగు వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయల నగదు, మూడు మొబైల్ ఫోన్లు, ఆన్లైన్ ట్రాన్సాక్షన్ స్టేట్మెంట్ ను స్వాధీనం చేసుకున్నారు. కొండారి నరసింహారెడ్డి, చెందిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చొల్లేటి శ్రీధర్ బాబు లను అదుపులోకి తీసుకోగా బద్ధం శ్రీనివాస్, అశోక్ రెడ్డి, బాంబు శ్రీనివాస్, నరేందర్ లు పారిపోయారు. ఈ కేసు పై వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉంటే 8712667445, 8712667446, 8712667447 నెంబర్లకు తెలియజేయాలని అధికారులు సూచించారు.